**భారతీయ జనతా పార్టీ**

11, అశోక రోడ్, న్యూ ఢిల్లీ 110001

పిబ్రవరి 28, 2013

**<u>ప్రతిపక్ష నాయకురాలు (లోక్ సభ) శ్రీమతి సుష్మా స్వరాజ్,</u>**

**<u>ప్రతిపక్ష నాయకులు (రాజ్య సభ) శ్రీ అరుణ్ జైట్లీ గారి ప్రకటన</u>**

ఈ రోజు పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్టులో భారత ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేందుకు ఎటువంటి ప్రయత్నమూ లేదు. ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్టును ప్రతికూల పరిస్థితుల్లో ప్రవేశపెట్టారు. యు.పి.ఎ. యెక్క విధాన నిర్ణయాల్లో స్తబ్దత వలన దేశ ఆర్థిక వ్యవస్థ ఈ దీన స్తితిని ఎదుర్కొంటున్నది. అవకాశాలు మెండుగా లేనందున ఆర్థిక మంత్రి నిస్సహాయ స్తితిలో ఉన్నారు. అందువలన ఆయన బడ్జెట్టులోని కొన్ని విభాగాలలో, పన్నుల్లో కొన్ని మెరుగులు దిద్దడం తప్ప మరేమీ చేయలేదు. ప్రసంగంలో పదజాలం తప్ప, ఆశించింది ఏమీలేదు. పరిశ్రమల ఉత్పత్తులను పెంచడానికి ఏమీ చేయలేదు. వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం విస్మరించింది. సామాన్యుడి గురించి మాటమాత్రమైనా చెప్పడం కూడా చేయలేదు.

ఎగుమతులను పెంచడానికి, ధరల పెరుగుదలను ఆపేందుకు, రూపాయిని బలపరచడానికి ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ఆర్థిక వ్యవస్థ పురోగతిని 5 శాతంకి తీసుకొచ్చిన యు.పి.ఎ. ప్రభుత్వం దానిని మరలా 9 శాతం వైపు మరల్చేందుకు ఒక ప్రణాళికను కూడా సిద్ధం చేయలేదు.

గారడిలో భాగంగా కొన్ని ప్రత్యక్ష, పరోక్ష పన్నులను కొన్ని తరగతుల వారికి పెంచడం, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం, లేక సరైన కేటాయింపులు చేయకపోవడం జరిగింది. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం, లేక సరైన కేటాయింపులు చేయకపోవడం ద్వారానే కనికట్టుగా నయినా ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరంలో ఆర్థిక మాంద్యాన్ని తగ్గించినట్టు చూపించారు. దీనికి చాలా ఉదాహరణలు పూర్తి బడ్జెట్ పత్రంలో ఉన్నాయి. ఈ సంవత్సరం అంచనాల ప్రకారం ఆహార రాయితీ బిల్లు రూ 75,000 కోట్లు. కానీ మార్చిన అంచనాల ప్రకారం నిజమైన ఖర్చు రూ. 85,000 కోట్లు. కానీ వచ్చే సంవత్సరంలో బడ్జెట్టు అంచనాల ప్రకారం దానిని రూ. 80,000 కోట్లకు కుదించారు, అయితే ఆర్థిక మంత్రి రూ. 10,000 కోట్లు అదనంగా కేటాయించినట్టు ప్రకటించారు, అది ఆహార భద్రత బిల్లు వలన. నిజానికి దానిలో పెంపు రూ. 5,000 కోట్లు మాత్రమే. అందువలన ఆహార రాయితీలపై దాని ప్రభావం అంతంత మాత్రంగానే ఉంటుంది. ఆరోగ్య పథకం ప్రకారం, ఈ సంవత్సరం బడ్జెట్టు రూ. 18515 కోట్లు కేటాయించింది, కానీ మార్చిన అంచనాల ప్రకారం గడుస్తున్న సంవత్సరంలో అది రూ. 15411 కోట్లు

మాత్రమే. వచ్చే సంవత్సర బడ్జెట్టులో ఈ కేటాయింపును రూ. 3,000 కోట్లు పెంచారు. పంచాయతి రాజ్ విషయంలో కూడా అదే జరిగింది. యు.పి.ఎ. యొక్క పతాక పథకం అయిన ఎం.ఎన్.ఆర్.ఇ.జి.ఎ. కార్యక్రమానికి మొదట్లో రూ. 40,000 కోట్లు కేటాయించారు. కానీ గత రెండేన్నుగా దానిని రూ. 33,000 కోట్లకి తగ్గించారు. గడుస్తున్న సంవత్సరానికి అయిన ఖర్చుల అంచనా రూ. 29387 కోట్లు. వచ్చే సంవత్సరంలో అసలు ఖర్చులు ఇంకా తగ్గవచ్చు. ఆర్థిక మంత్రి కనికట్టుగా ఆ లక్ష్యాన్ని రూ. 33,000 కోట్లుగానే ఉంచారు. నిజానికి అంత ఖర్చుచేయబోరని తెలిసికూడా. విఫలతకి ప్రతీక ఏమిటంటే, ప్రధాన మంత్రి వీధుల పథకం. దానికి రూ. 29677 కోట్లు కేటాయించారు. మార్చిన లెక్కల ప్రకారం గడుస్తున్న సంవత్సరంలో 40 శాతం, అంటే రూ. 8100 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. రానున్న సంవత్సరంలో దానిని రూ. 15690 కోట్లకు పెంచాలని ప్రతిపాదించారు.

యు.పి.ఎ. యొక క్రొత్త పతాక పథకం లబ్దిని డబ్బు రూపంలో తరలించడం. అన్నీ కలిపి ఈ పథకం క్రింద ఉన్న 26 పథకాల క్రింద బడ్జెట్టులో చేసిన కేటాయింపు రూ. 5595.02 కోట్లు. ఈ రోజు వరకు దాని క్రింద నిజంగా పెట్టిన ఖర్చులు రూ. 5.38 కోట్లు మాత్రమే. భారత రాజకీయాల్లో ఈ పథకం పూర్తి మార్పును తెస్తుందని అంచనా.

బడ్జెట్టులో ఒక హెచ్చరిక కూడా ఉన్నది. పెట్రోలియం రాయితీలను రూ. 96980 కోట్ల నుండి, రూ. 65,000 కోట్లకు తగ్గించాలని. ముందుముందు పెట్రోలు, డీసల్, గాసు ధరలను మరోసారి పెంచేందుకు అది ఒక సూచన.

బడ్జెట్టు ఒక విధాన పత్రం కాదు. దృక్పదంలో మార్పును అది సూచించదు. ఇది ఒక లెక్కల పట్టీ మాత్రమే, దానిలో ఖర్చులను తగ్గించడం జరిగింది, కానీ ఇప్పట్లో వాటి పెంపును సూచించడం లేదు. దీనివలన ప్రగతి ఊపందుకోదు. పేదవారు, బలహీనవర్గాలు, మధ్య తరగతి వారితో కలిపి ఈ బడ్జెట్టు యొక్క బాధితులు.

(ఆర్.కె. సిన్హా)

కార్యదర్శి

బీజేపి పార్లమెంటరీ పార్టీ